ప్రజాశక్తి

శనివారం 13 జనవరి 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా







ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు


పల్లెకు పోదాం..!

● సంక్రాంతికి వాహనాలన్నీ ఆంధ్రావైపుకు ● జాతీయ రహదారిపై రద్దీ

ప్రజాశక్తి - కంచికచర్ల, జగ్గయ్యపేట : సంక్రాంతికి జనం పల్లెబాట పట్టారు. తమ తమ స్వగ్రామాలకు వెళ్లి సంబరాలను ఘనంగా చేసుకునేందుకు ప్రయాణాలకు ఉపక్రమించారు. దీంతో 65వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాలు భారీ స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర స్వర్ణ టోల్‌వేస్ వద్ద హైదరాబాద్ నుండి వస్తున్న వాహనాలతో రద్దీ నెలకొంది. తెలంగాణా ప్రాంతంలో స్థిరపడిన ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు భారీ సంఖ్యలో వస్తుండడంతో కీసర టోల్‌గేట్ కార్లతో నిండిపోయింది. తెలుగువారికి అతిపెద్ద పండగైన సంక్రాంతికి సెలవులు రావటంతో ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారు తమ తమ స్వగ్రామాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పండుగ సంబరాలు జరుపుకునేందుకు కార్లలో బయలుదేరి వస్తున్న దృశ్యాలు జాతీయ రహదారిపై కనిపిస్తున్నాయి. శనివారం నుంచి ఈనెల 18వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలకు సంక్రాంతి సెలవులు ఇవ్వటంతో సొంత వాహనాల్లో బయలుదేరారు. కుటుంబాలతో సహా శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ ఇతర తెలంగాణ జిల్లాల నుంచి బయలు దేరిన వాహనాలు ఉదయం 11 గంటల నుండి ఆంధ్రాలోకి ప్రవేశించడం ప్రారంభమైంది. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై తెలంగాణలోని పంతంగి టోల్‌ప్లాజా నుంచి రద్దీ మొదలైయింది. ఎపిలోని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లులోని జిఎంఆర్ టోల్ గేట్, కంచికచర్ల మండలం కీసరలోని టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు సంఖ్య భారీగా పెరిగింది. వడివడిగా వస్తున్న వాహనాలతో జాతీయ రహదారి మొత్తం చీమలదండుగా దర్శనమిస్తోంది. రద్దీ కారణంగా కీసర టోల్‌గేట్ వద్ద పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. అక్కడ విజయవాడ వైపుకు వచ్చే మార్గంలో టోల్‌ప్లాజా సిబ్బంది మొత్తం 7 లైన్లను ఏర్పాటు చేశారు. వీటిలో మూడు ఫాస్ట్‌ట్రాక్‌లుకాగా, మిగిలినవి క్యాష్ కౌంటర్లు. అయితే ఫాస్ట్‌ట్రాక్‌లు సరిగా పనిచేయకపోవటంతో (మిగతా 6లో)

సీట్లు...ఫైట్లు

- వైసిపిలో సమన్వయం కుదిరేనా ?
- కేడర్ ఐక్యంగా పనిచేసేనా !
- కనిపించిన బందరు ఎంపి బాలశౌరి



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో, పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధికార వైసిపిలో ఎంపి, కొందరు ఎంఎల్‌ఎలకు మధ్య అంతర్గత విభేధాలున్నాయి. ఐ ప్యాక్ టీంల సర్వే ఆధారంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజవకర్గాలకు ఇన్చార్జుల జాబితాలను వైసిపి అధిష్టానం ప్రకటిస్తోంది. అయితే ఆయా నియోజకవర్గాల్లో నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేధాలను ఎలా సర్దుబాటు చేస్తుందనేది చర్చనీయాంశమైంది.

అంతర్గత కలహాలు ఇలా...ఎన్నికల్లో ముందుకు ఎలా

జిల్లా మంత్రి అయితన పెడన ఎంఎల్ఎ జోగి రమేష్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక గ్రూపుల మధ్య కొద్ది రోజుల వరకు అంతర్గత పోరు సాగింది. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లోనూ ఈ విషయం కొట్టొచ్చినట్లు కనిపించింది. పెడన నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి చెరువుల్లో నీటి శుద్ధికి అవసరమైన ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు జిల్లా పరిషత్ కోట్లాది రూపాయలు కేటాయించినా పనులు ముందుకు సాగలేదనే చర్చ ఉంది. జడ్పీ నిధులతో గత ఏడాది ముద్రించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను పెడన నియోజకవర్గంలో పంపిణీ చేసేందుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. సిఎంవో చొరవతో ఈ నియోజకవర్గంలో స్టడీ మెటీరియల్ పంపిణీ ఆలస్యంగా జరిగిందని అప్పట్లో చెప్పుకున్నారు. తాజాగా ఈ నియోజకవర్గ ఇన్చార్జిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక భర్త రామును అధిష్టానం నియమించింది. ఈ నియోజకవర్గంలోని జోగి రమేష్ అనుచరులు వచ్చే ఎన్నికల్లో రాముకు సహకరిస్తారా? లేక చాపకింద నీరులా ఎన్నికల్లో దెబ్బతీస్తారా? అనే చర్చ సాగుతోంది. మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) మధ్య పలు అంశాల్లో తీవ్ర విభేధాలు నెలకొని ఉన్నాయి. వైసిపి అధిష్టానం విడుదల చేసిన రెండో జాబితాలో పేర్ని నాని తనయుడు కృష్ణమూర్తి (కిట్టు) పేరును మచిలీపట్నం ఇన్చార్జిగా ప్రకటించారు. ఆ తర్వాత ఎంపి వల్లభనేని బాలశౌరి తన నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. కేంద్ర మంత్రి పర్యటనలోనూ ఎక్కడా పాల్గొనలేదు. మూడో జాబితాలో టిడిపి నుంచి వైసిపిలో చేరిన విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని)ని విజయవాడ ఎంపి నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించినా, (మిగతా 6లో)

వత్సవాయి తహశీల్దారు ఆఫీసుపై ఎసిబి దాడి

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి తహశీల్దారు కార్యాలయంపై శుక్రవారం సాయంత్రం అవినీతి నిరోధక శాఖ అధికారులు (ఎసిబి) దాడి చేశారు. తహశీల్దారు వైకుంఠ రావుతోపాటు గ్రామ సర్పంచ్ నరేంద్రను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. ఎసిబి ఎఎస్‌పి స్నేహిత మీడియాతో మాట్లాడుతూ స్పందనలో ఆలూరుపాడు గ్రామానికి చెందిన ఎంపిటిసి పనితి గోపాలకృష్ణ ఫిర్యాదు మేరకు ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. గోపాలకష్ణ బాబాయ్ పనితి కొండకు చెందిన 84 సెంట్ల భూమికి పట్టాలు ఇచ్చేందుకు తహశీల్దారు ఆదేశాల మేరకు ఆ గ్రామ సర్పంచ్ నరేంద్ర మధ్యవర్తిత్వం వహించి తహశీల్దారు కార్యాలయంలో రూ. 50,400 నగదును తీసుకుం టుండగా దాడి చేసినట్లు తెలిపారు. నగదును స్వాధీనం చేసుకొని తహశీల్దారు వైకుంఠ రావు, సర్పంచ్ నరేంద్రను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దీనిపై విచారణ కొనసాగుతోందని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న స్నేహిత





పట్టుబడిన తహశీల్దారు, సర్పంచ్

కోడి పందేలకు బరులు

- అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతల కనుసన్నల్లో ఏర్పాట్లు
- కన్నెత్తి చూడని పోలీసులు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్, తిరువూరు : సంక్రాంతి పండుగకు కోడి పందేలు నిర్వహించేందుకు విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలు సిద్ధమయ్యాయి. మరో రోండు రోజుల్లో పండుగ ప్రారంభంకానుండగా, పందేల నిర్వహణ కోసం అధికార వైసిపి నేతలు బరులను సిద్ధం చేస్తున్నారు. పందేల నిర్వహణపై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అవి ఎక్కడా అమలు కావడంలేదు. పేరుకు పందేలపై నిషేధం ఉందని, పోలీసు, రెవెన్యూ, పశుసంవర్ధకశాఖ అధికారులతో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసినట్లు సాక్షాత్తు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా ప్రత్యేక బందాలు పనిచేస్తున్న దాఖలాలే లేవు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లిలో పందేల నిర్వహణ కోసం అధికార వైసిపి నాయకులు సన్నాహాలు ప్రారంభించారు. కొత్తూరు తాడేపల్లిలో స్థానిక నాయకులే ఏటా పందేలు నిర్వహించే మామిడి తోటలోనే బరులను సిద్ధం చేశారు. ఇక్కడ ప్రతి రోజూ లక్షలాది రూపాయల మేర పందేలు జరుగుతాయి. దీనికితోడు కోత ముక్క, గుండాట కూడా నిర్వహిస్తారు. ఇప్పటికే ఆయా జూద క్రీడలు నిర్వహించే వారు స్థానికంగా ఉన్న అధికార వైసిపి నాయకులు, పందేల నిర్వాహకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. కాగా, విజయవాడ నగరం పక్కనే ఉన్న జక్కంపూడి వద్ద (అంబాపురం పాముల కాల్వకు కొద్ది మీటర్ల దూరంలో) పెద్ద కోడి పందేల బరిని సిద్ధం చేస్తున్నారు. విజయవాడకు చెందిన అధికార వైసిపి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలువురు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు దగ్గరుండి మరీ పందేల బరులను సిద్ధం చేయిస్తున్నారు. గతేడాది కూడా అక్కడే పందేలు నిర్వహించగా, పోలీసులు కనీసం కన్నెత్తి చూడలేదు. ఏటా పందేలపై నిషేధం ఉందని, ఎవరూ పందేలు నిర్వహించొద్దని పోలీసులు, రెవెన్యూ అధికారులు చెబుతున్నా, చివరి నిమిషంలో వారంతా పక్కకు తప్పుకుంటున్నారు. ఈ ఏడాది పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నా రెవెన్యూ, పోలీసు (మిగతా 6లో)



తిరువూరు మండలం ముత్తగూడెం చెక్ పోస్టు సమీపంలోని మామిడితోటలో కోడి పందేల నిర్వహణకు ఏర్పాటు చేసిన బరులు



యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్నకు జ్ఞాపికను అందిస్తున్న మంత్రి రోజా

స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

మంత్రి రోజా

ప్రజాశక్తి - విజయవాడ : నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్.కె.రోజా పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి జాతీయ యువజన దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి రోజా ముఖ్య అతిధిగా మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముకని, వారు (మిగతా 6లో)

25 మందికి జాతీయ ప్రతిభా పురస్కారాలు



ప్రజాశక్తి-విజయవాడ: స్వామి వివేకానంద బోధనలతో యువతను జాగృతం చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర తెలుగు, సంసత అకాడమీ చైర్ పర్సన్ డా నందమూరి లక్ష్మీ పార్వతి అన్నారు. శుక్రవారం విజయవాడలోని హోటల్ ఐలాపురంలో గల కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ మిత్ర జాతీయ ప్రతిభా పురస్కార వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్ అధ్యక్షత వహించిన ఈ వేడుకలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 25 మందికి సంఘ మిత్ర జాతీయ పురస్కారం 2024 అవార్డులను అందచేశారు. కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ సి.ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచానికి స్ఫూర్తినిచ్చిన వ్యక్తి వివేకానంద అని, సమాజంలో వివిధ రంగాలలో ప్రతిభ కలిగిన వ్యక్తులను గుర్తిస్తూ ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు డా.అద్దంకి రాజా యోనా సంఘ మిత్ర పేరుతో పురస్కారాలనివ్వడం హర్షణీయం మన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసినమాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫీ మాట్లాడుతూ యువత తమలో దాగివున్న నైపుణ్యాలను గుర్తెరిగి తద్వారా సామాజిక చైతన్యానికి, దేశాభివద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జ్యోతి ప్రజ్వలన తో సభను ప్రారంభించి, వివేకానంద చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ రాష్ట్ర కార్యదర్శి యం. బాలగంగాధర్ తిలక్, పుడమి సాహితీవేదిక అధ్యక్షుడు డా.చిలుముల బాల్ రెడ్డి, డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మేదర సురేష్ కుమార్, ప్రముఖ సాహితీ వేత్త కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధి పనుల పరిశీలన



ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సామినేని ఉదయభాను - విమల ఉద్యానవనం అభివద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తామన్నారు. శ్రీ తిరుపతమ్మ వారి దేవస్థానాన్ని 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని అలాగే 2.18 కోట్ల రూపాయలతో మునేరు అవతల నుండి వాటర్ ట్యాంక్ వరకు పైప్ లైన్ నిర్మాణం, 30 లక్షల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు, 20 లక్షల రూపాయలతో స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే తూర్పు బజార్ నందు 50 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు కనకపూడి భాస్కరరావు, జగ్గయ్యపేట పట్టణ కౌన్సిలర్ తన్నీరు నాగేంద్ర, మండల సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి మైలవరం: ప్రజల భద్రత కొరకు పోలీస్ శాఖ నిబంధనలు రూపొందించి అమలు చేస్తుందని ఎసిపి ఎం. రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ కొరకు కొత్తగా తయారు చేయించిన ట్రాఫిక్ హెచ్చరిక బోర్డులను, స్టాపర్స్ ను విలేకరుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని న్నారని మరి కొందరు మత్యువాత పడుతున్నారని అన్నారు. వాహనాలు అతివేగంగా నడప రాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మలుపుల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సిఐ మోహన్ రెడ్డి నేతత్వంలో ఎస్ఐ ఎస్.హరి ప్రసాద్ దాతలను సంప్రదించి వారి సహకారంతో మైలవరం పరిధిలోని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల బైపాస్ వద్ద నుండి బాడవ టోల్గేట్ వరకు ఈ ట్రాఫిక్ హెచ్చరిక బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ.హరిప్రసాద్ పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్రాన్ని మధ్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని నందిగామ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య విమర్శించారు. కంచికచర్ల పట్టణ పరిధిలో గల మోడల్ కాలనీ నందు శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోగంటి బాబు, గుర్రం రామకృష్ణ, ఓంకార్, వేమ వెంకట్రావు, తాడపనేని లక్ష్మణరావు, తోటకూర దుర్గా, గణేష్ పాల్గొన్నారు.

వాష్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వాష్ స్టేషన్ ను శుక్రవారం పట్టణ మహిళా సమాఖ్య (మెప్మా) వారితో కలిసి కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా సిఎమ్ఎమ్ దయావతి మాట్లాడుతూ కరోనా విజంభిస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయానికి పనుల మీద వచ్చే వారు పరిశుభ్రత పాటించాలి అనే ఉద్దేశంతో అన్ని మున్సిపాలిటీలలో యునిసెఫ్ సౌజన్యంతో ఏర్పాటు చేశారని, ఇందులో భాగంగా కొండపల్లి మున్సిపాలిటీలో కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అడపా వెంకయ్య నాయుడు, లంకే అంకమోహన్రావు, మోటూరి సుధీర్ పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-నందిగామ: సంక్రాంతికి కోడి పందేలు, జూదాలు నేరమని నందిగామ ఆర్‌డిఒ సాయిబాబు పేర్కొన్నారు. నందిగామ, పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి పి సాయి బాబు అధ్యక్షతన నందిగామ రెవెన్యూ డివిజనల్ వారి కార్యాలయం నందు సంక్రాంతి పండుగ సందర్బంగా కోడిపందాలు, జూదలు ఆడుట చట్ట రిత్యా నేరం అని అటువంటి కార్యక్రమంలు నిర్వహించకుండా చూడాలి అని సంబంధిత ఆదికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంనకు నందిగామ ఏసీబీ జనార్దన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అసత్య ప్రచారం తగదు : చిన్ని



ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 7న నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా బహిరంగ సభ తిరువూరులో విజయవంతమైన సంద ర్భంగా టిడిపి తిరువూరు నియోజకవర్గ కార్యాల యంలో ఆపార్టీ నాయకుల, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ దేవదత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో ఒక వ్యక్తికి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఐదు సార్లు అవకాశం కల్పించిందని, అయన సతీమణికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అవకాశం ఇచ్చింది తెలుగుదేశం పార్టీయే అన్నారు. ఇప్పుడు అయన వైసీపీలోకి వెళ్లి చంద్రబాబు నాయు డుపై అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంకో వ్యక్తికి రెండు పర్యాయాలు ఎంపీగా అవకాశం కల్పించింది కూడా టిడిపి పార్టీనే అని, ఆ వ్యక్తి విజయవాడ పార్లమెంట్ పరిధిలో 60 శాతం టిడిపిని ఖాళీ చేసేస్తానని ప్రగల్భాలు పలకటం విడ్డూరంగా ఉందన్నారు. వీళ్లిద్దరూ రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతారని చెప్పారు.

ఐదు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ: వీఎంసిలో ఐదు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు జరిగింది. గురువారం 6 ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. నగరపాలక సంస్థ సెక్రటరీ కె వసంతలక్ష్మీ ఆధ్వర్యంలో ఈ కమిటీల ఏర్పాటు జరిగింది. సంపూర్ణం పారిశుద్ధ్యం, ఆరోగ్యం ప్రత్యేక కమిటీకి చైర్మన్‌గా మొహమ్మద్ షహీనా సుల్తానా (59వ డివిజన్ కార్పొరేటర్), డిప్యూటీ చైర్మన్‌గా బలసాని మణెమ్మ (35వ డివిజన్ కార్పొరేటర్), నగర సమగ్రాభివద్ధి ప్రత్యేక కమిటీకి చైర్మన్‌గా శీరంశెట్టి పూర్ణచంద్రరావు (55వ డివిజన్ కార్పొరేటర్), డిప్యూటీ చైర్మన్‌గా కుక్కల అనిత (24వ డివిజన్ కార్పొరేటర్), ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటీ చైర్మన్‌గా అంబడిపూడి నిర్మల కుమారి (2వ డివిజన్ కార్పొరేటర్), డిప్యూటీ చైర్మన్‌గా కుమారి మైలవరపు మాధురీ లావణ్య (45వ డివిజన్ కార్పొరేటర్), మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ చైర్మన్‌గా కుమారి భీమిశెట్టి ప్రవల్లిక (3వ డివిజన్ కార్పొరేటర్),డిప్యూటీ చైర్మన్‌గా మైలవరపు రత్నకుమారి (44వ డివిజన్ కార్పొరేటర్), విద్యా, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీ చైర్మన్‌గా చెన్నగిరి రామమోహన రావు (32వ డివిజన్ కార్పొరేటర్), డిప్యూటీ చైర్మన్‌గా ఉమ్మడి వెంకటేశ్వర రావు (52వ డివిజన్ కార్పొరేటర్) ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు వీఎంసి సెక్రటరీ తెలిపారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కంచికచర్ల: మొగులూరు గ్రామంలో తెలంగాణ అక్రమ మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తం ని అదుపులోకి తీసుకుని 120 మద్యం బాటిల్లను పోలీసులు సీజ్ చేశారు. ఆ గ్రామానికి చెందిన నల్లజర్ల వేణు తెలంగాణ మద్యాన్ని విక్రయిస్తుండగా ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగేంద్ర కుమార్ తెలిపారు.

ఎంపి కేశినేనికి స్వాగతం

ప్రజాశక్తి-వన్‌టౌన్: భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్‌సిపి కార్యాలయానికి తొలిసారిగా శుక్రవారం విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) రావడంతో వైసిపి శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, సామినేని ఉదయభాను, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్ చార్జి దేవినేని అవినాష్, పశ్చిమ ఇంచార్జ్ ఆసిఫ్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ రూహుల్లా. వైసిపి శ్రేణులు, వైసిపి నేతలను, కార్యకర్తలను దగ్గరుండి ఎంపి కేశినేని నానికి ఎమ్మెల్యే వెలంపల్లి పరిచయం చేశారు. తొలుత వైఎస్ విగ్రహానికి పూల మాల వేసిన ఎంపి కేశినేని నాని నివాళులర్పించారు.





కెబిఎన్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కాకరపర్తి భావనారాయణ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆ కళాశాల ఉమెన్స్ స్టడీ సెంటర్, ఇన్నర్‌వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఆ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సంక్రాంతికి చాలా ప్రధానమైన స్థానముందన్నారు. తొలి రోజు ముగ్గుల పోటీలను అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో నిర్వహించారు. అదేవిధంగా గాలిపటాల పోటీలను సైతం సందడిగా జరిపారు. వాటితో పాటుగా మెహందీ పోటీలలో విద్యార్థినులు పోటీ పడ్డారు. వాటితో పాటుగా పండి వంటల పోటీలల్లోనూ విద్యార్థినులు వారి సత్తా చూపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కష్ణవేణి, ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు కరంబీర్‌కౌర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-వీరులపాడు: సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహా లక్ష్మణుడు పేర్కొన్నారు. జుజ్జూరు, అల్లూరు గ్రామాల్లో చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలతో గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా కుటుంబ సభ్యులతో గడుపుకోవాలని, కోడిపందాలు, జూదం వైపు వెళ్లకుండా ఉండాలని సూచించారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సూచించారు. రౌడీ షీటర్లు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావత్ కోటి , బందెల రాణి వైస్ ఎంపీపీ వేమూరి అదాం ఎంపిటీసీ సభ్యులు బాయమ్మ, మాజీ గ్రామ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగేశ్వరరావు, మావురి రాజగోపాల్ రెడ్డి, కుంపటి శ్రీను పాల్గొన్నారు.

మట్టి రోడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బండిపాలెం గ్రామంలో ఈద్గా వెళ్లేందుకు, ముస్లిం శ్మశానవాటికకు వెళ్లేందుకు నూతన రహదారి మార్గన్ని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషితో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రన్ హుసేన్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మొహిద్దిన్, గౌరవరం మాజీ సొసైటీ అధ్యక్షులు బాలి సైదా, బండిపాలెం సొసైటీ అధ్యక్షులు కాసరగడ్డ రామారావు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అన్నారు.

కూరడవల్లి మహోత్సవం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో విశిష్టమైన 27వ రోజు శుక్రవారం కూడరవల్లి మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. గోదా సమేత శ్రీ కష్ణమూర్తి ఉత్సవ మూర్తులను రామానుజుల వారిపల్లకి సేవతో ఆండాళ్ గోష్టి సభ్యులు మేళ తాళాలు మంగళ వాయిద్యా నడుమ పసుపు కుంకుమ పువ్వులు చీర గాజులు పండ్లు ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించారు.

అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తా

● వైసిపి పెడన ఇన్చార్జి ఉప్పాల రాము

ప్రజాశక్తి- పెడన : నియోజకవర్గంలోని అన్ని వర్గాల వారిని సమానంగా కలుపుకుని ముందుకు వెళతానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. ఎన్నికల్లో పెడన నియోజకవర్గంలో భారీ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన చెప్పారు. శుక్రవారం మండల పరిధిలోని కూడూరు పంచాయతీ శివారు కొత్తూరులో ని ఆయన నివాసం వద్ద పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు పలువురు రాముకు అభినందనలు తెలియజేశారు. వైసిపి మూడో విడత జాబితా విడుదలలో పెడన అసెంబ్లీ నియోజకవర్గ



ఉప్పాల రాముకు శాలువా కప్పి అభినందిస్తున్న దృశ్యం

అభ్యర్థిగా రాముని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి రాము తండ్రి రాంప్రసాద్ పెడన సమన్వయకర్తగా పనిచేశారు. అంతే కాకుండా రాము సతీమణి హారిక ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నారు. ఇలాంటి తరుణంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా రాముని పార్టీ నియమించడం పట్ల పట్టణంలోని ఆయన కార్యాలయం, కొత్తూరు లోని ఆయన నివాసం వద్ద అభిమానులు భారీగా బాణ సంచాలు కాల్చి సీట్లను పంచిపెట్టి, అభినందనలు తెలియజేశారు.

బోసిపోయిన జోగి కార్యాలయం : రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి రమేష్ కు పెడన అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ రాక పోవడంతో బ్రహ్మపురంలో ఉన్న రమేష్ కార్యాలయం శుక్రవారం వెలవెలబోయింది. అభిమానులు కార్యకర్తలు ప్రజలతో ఎప్పుడు కలకల్లాడే ఈ కార్యాలయం బోసిపోవడంతో ఆయన వర్గం నిమ్మకుండిపోయారు. ఇదిలా ఉండగా మూడు రోజులు పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న ఓ స్వచ్ఛంద సంస్థ రెండో రోజు శుక్రవారం ఈ కార్యక్రమానికి ఏర్పాటుచేసిన స్వాగత బ్యానర్లలో తీసివేయడం కొస మెరుపు.



అన్నసమారాధన

ప్రజాశక్తి-పెడన : పట్టణ గ్రామ దేవత అయిన శ్రీ పైడమ్మ అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ, రూరల్ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ వంశపారపర్య ధర్మకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి 23 వేల మంది పైగా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఆలయ ఈవో తిక్కశెట్టి వీర వెంకట మోహన్ రావు, ధర్మకర్త దాసు వాయునందన రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

రైతులు ఈక్రాప్ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : విపత్తుల సమయంలో పంట నష్టపోయిన రైతులకు ఈ క్రాప్ నమోదు ద్వారా మాత్రమే ప్రభుత్వ పరిహారం, రాయితీలు అందిస్తోందని, కాబట్టి రైతులందరూ ఈక్రాప్ నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి జె.భవాని సూచించారు. బాపులపాడు మండలం పెరికీడులో అపరాల పంటను, ఈక్రాప్ నమోదును క్షేత్రస్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈక్రాప్ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రబీ సీజన్లో మండల వ్యాప్తంగా 14,948 ఎకరాల్లో మినుము, పెసలు, మొక్కజొన్న సాగు చేస్తుంటే 4560 ఎకరాల్లో మాత్రమే ఈక్రాప్ నమోదు జరిగిందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని, ఈకేవైసీ కూడా సరిచూసుకోవాలని భవాని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వీఏఏ, రైతులు పాల్గొన్నారు.

అసమానతలు రూపుమాపేందుకు బిఆర్ అంబేద్కర్ కృషి

● రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దేశంలో అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అందుకు ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అసమానతలు రూపుమాపేందుకు ఆయన కృషి మరువలేనిదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజయవాడలో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా జిల్లా స్థాయి సామాజిక సమతా సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విక్టర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా, జిల్లా కలెక్టర్ పి.రాజబాబు విశిష్ట అతిథిగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత లక్ష్మీ టాకీస్ సెంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓడలి వద్ద కూడలి వద్ద సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డబ్బు కళాకారులు డబ్బు వాయిస్తూ ప్రదర్శించిన వివిధ విన్యాసాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అలాగే కూడలి వద్ద ఏర్పాటుచేసిన మానవహారంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ వంద



సంవత్సరాల క్రితం ఎవరైనా సరే ఉద్యోగం కోసం గానీ చదువుకోవడం కాని వ్యాపారం చేయడం గాని బయట ప్రదేశాలకు పోయేందుకు హక్కు లేదన్నారు. మహిళలు నేడు స్వేచ్ఛగా అమెరికాకు ఢిల్లీ కో పోగలుగుతున్నారంటే అది అంబేద్కర్ చలవే అన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెద్ది రోజా, జడ్పీ సీఈవో వి. జ్యోతిబసు, మచిలీపట్నం ఆర్ డి ఓ ఎం వాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు షేక్ , కష్ణా విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ ఎన్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్రాంతి ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలను పురిష్కరించుకుని క్రీడా పోటిలు, ముగ్గుల పోటిలను తాహశీల్ధార్ అంజేయులు, మాజీ పాలకవర్గ సభ్యులు పాలేటి చంటి, పర్వతనేని ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్బంగా తాహశీల్ధార్ అంజేయులు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనతరం క్రీడాలలో విజయం సాధించిన క్రీడాకారులకు, ముగ్గులు పోటీలలోని



కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'రా.. కదిలిరా' సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 18వ తేదిన గుడివాడ నియోజవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రా కదిలిరా కార్యక్రమంలో భాగంగా జరిగే బహిరంగ సభకు మాజీ మంత్రుల కొల్లు రవీంద్ర, మండలి బుద్ధ ప్రసాద్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించి సభా ఏర్పాట్లను ప్రారంభించారు. శుక్రవారం స్థానిక మల్లాయిపాలేం సమీపంలోని అలంకృత పంక్షణ్ హాల్ సమీపంలో ఈ నెల 18వ తేది ఏర్పాటు చేయనున్న టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభ ప్రాంగణానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, కేశినేని చిన్నిలతో పాట జిల్లాలోని టిడిపి ఇన్చార్జ్‌లు, జనసేన నేతలుతో కలసి 25 ఏకరాలలో ఏర్పాటు చేసే సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు బోడె ప్రసాద్, శాసనమండలి మాజీ సభ్యులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కాకరాల సుభాస్‌చంద్రబోసు(సురేష్), టిడిపి ఇన్చార్జ్‌లు కాగిత కష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఈనెల 18వ తేదీన గుడివాడలో జరిగే తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్రామ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు



ఏర్పాట్లు పరిశీలన చేస్తున్న నాయకులు

చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో టిడిపి జనసేన పార్టీలో కలిసిన ఉమ్మడి పార్టీ విజయ డంక మోగించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బచ్చు రఘునాథ్, ప్రసాద్, మండలి రామ్మోహన్రావు, గుడివాడ మల్లికార్జునరావు, ఎలవర్తి చిన్న, కొట్టే విజయ్ తదితరులు పాల్గొన్నారు

జూద క్రీడలు ఆడితే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-పెదపారుపూడి : రాబోయే సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఎటు వంటి జూద క్రీడలు నిర్వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పెదపారుపూడి ఎస్సై నాగ కళ్యాణి ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు సాంప్రదాయ ముసుగులో జూద క్రీడలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూదక్రీడలు ఆడితే పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** సంక్రాంతి పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పేకాట, కోడి పందాలు, మద్యం సేవించి ఏ విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తాసిల్దార్ డి వనజాక్షి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ అందరూ సంతోషకరమైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి-గన్నవరం : భారీ లారీల వల్ల మెయిన్ వాటర్ పైపు పగిలి రెండురోజులుగా వెంకట నరసింహపురం కాలనీకి బంద్ అయిన్ నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. కేసరపల్లి సర్పంచ్ మౌనిక ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది రెండు రోజులుగా శ్రమించి ఎట్టకే లకు నీటి పైపులను బిగించారు. దాదాపు 15 అడుగుల లోతులో పైపులు పగిలిపోయాయి. దీనితో లోతుగా తవ్వాల్సి వచ్చింది. రేపటి కల్లా నీటి పునరుద్ధరణ జరుగుతుందని సర్పంచి చెప్పారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బుద్దవరం గ్రామంలో కర్నాటి పోతురాజు, వెంకటేశ్వరమ్మ కుమార్తె కర్నాటి నాగ మణి రెండు కిడ్నీలు పూర్తిగా క్షీణించి అనారోగ్య పాలవటంతో తన కన్న తండ్రి ఒక కిడ్నీ ఇచ్చి ఆమె ప్రాణాలు నిలబెట్టారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి గన్నవరం మండలం జనసేన పార్టీ మండల కమిటీ తరపు నుంచి 20,000ఆర్థిక సాయం గురువారం చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పచ్చిపాల లక్ష్మణ రావు, జిల్లా కార్యదర్శి చిమట రవి వర్మ, రూరల్ మండల అధ్యక్షులు పొదిలి దుర్గారావు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన నాయకుల పర్యటన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం కొత్త పూడి గ్రామంలో జనసేన,టిడిపి నాయకులు పర్యటించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి శ్రేణులు ఐకమత్యంగా ఉండి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి గ్రామాభివద్ధికి బాటలు వేసుకోవాలని జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి బండి రామకృష్ణ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలను రామకష్ణ దష్టికి తీసుకువస్తూ తాగునీటి సమస్య, ఇళ్ల స్థలాల పంపిణీ రోడ్లపరిస్థితి, స్మశానవాటికలు తదితర గ్రామ సమస్యలను తెలిపారు. అనంతరం గ్రామంలో జన్యుపరమైన సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పరిస్థితి తెలుసుకున్న రామకష్ణ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. జనసేన టిడిపి నాయకులు పరింకాయల శివాజీ గణేష్, బొల్లా వెంకట ప్రసాద్, పరింకాయల శేఖర్, మెరుగు రమేష్, పెద్దిశ్యాంబాబు, పరింకాయల రాధాకష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి ఉయ్యూరు : ఉయ్యూరు పట్టణ పరిధిలో పలు అభివద్ధి పనులకు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.2.25 కోట్లతో ముస్లిం కమ్యూని టీ హాల్, రూ. 103.23 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం నగరపంచాయతీ చైర్మన్ వి సత్యనారాయణ, వైసీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలసి ప్రారంభించగా కాటూరు రోడ్డులో మోడరన్ కబేళా నిర్మాణం, వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. కాగా ఈకార్యక్రమానికి కమిషనర్ సహా నగరపంచాయతీ ఉద్యోగులు ఎవ్వరూ హాజరుకాకపోవడం విశేషం.

జాతీయ స్థాయి టిటి పోటీలకు ఆర్షియా

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 14 నుండి 18వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరుగనున్న అండర్ -19 స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొనేందుకు నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం టిటి క్రీడాకారిణి పి.ఆర్షియా ఎంపికైనందని టేబుల్ టెన్నిస్ కోచ్ బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఐజిఎంసి స్టేడియం కోచ్‌లు ఎస్.కె. అక్రం, ఎస్.కె.గౌస్ జాతీయ స్థాయి పోటీలు ఎంపికైన క్రీడాకారిణిని అభినందించారు. జాతీయ స్థాయిలో పతకం తీసుకువచ్చి నగరానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.



చిత్రకారుడు జగన్మోహనరావుకు అవార్డు

ప్రజాశక్తి-భవానీపురం: ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీతశిల్పిగా పేరుపొందిన భవానీపురం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన బొండా జగన్మోహనరావుకు పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాకు చెందిన ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ పోటీల్లో 'లెజెండరీ ఆర్టిస్ట్ అవార్డు- 2023' లభించింది. గిరిజనుల జీవితాలపై అనేక చిత్రాలను గీచిన బొండాకు ఈ అవార్డును , ఆయన గీచిన చిత్రాలతో కూడిన 12 నెలల టేబుల్ క్యాలెండర్‌ను, శాలువలను నిర్వాహకులు పోస్టు ద్వారా శుక్రవారం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు తనకు లభించడం ,తాను పోటీకి పంపించిన చిత్రాల్లో 12 చిత్రాలను ఎన్నుకుని వాటితో తన పేరున క్యాలెండర్‌ను ముద్రించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజనుల జీవితాలపై వందలాది చిత్రాలను గీశానని ఆయన చెప్పారు. ఇప్పటివరకు తనకు 150 కి పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయని తెలిపారు. తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.




ఫుడ్ కోర్టు ఏర్పాటుపై నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గ రాజకీయ పార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో షాజహూర్ ముసాఫర్ ప్రాంతాల్లో ఫుడ్ కోర్ట్ నిర్మాణాన్ని ఆపాలని శుక్రవార నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నటువంటి ఫుడ్ కోర్ట్ నిర్మాణాన్ని జనసేన పార్టీతో పాటు స్థానిక నేతలు అందరూ కూడా వ్యతిరేకిస్తున్నారని ఇక్కడ ఫుడ్ కోర్ట్ యేర్పాటు చేయవద్దని అదికారులకు కుడా విజ్ఞప్తి చేశామని, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తే కుల్చేస్తామని మేము గతంలోనే చెప్పామన్నారు. ఆరోజు నుంచి ఇక్కడ పనులు ఆగాయని మరల నాలుగు రోజులనుంచి ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు పనులు ప్రారంభించారని ఈ ఫుడ్ కోర్ట్ వల్ల ముసాఫిర్ ఖానాలో ఫంక్షన్ చేసుకునేటువంటి ముస్లిం సోదరులు ఇక్కడ పార్కింగ్ చేసుకోవడానికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి ఖాదర్ బాషా, జనసేన పార్టీ నాయకులు సోమీ గోవింద్, సయ్యద్ ముబీనా పాల్గొన్నారు.



టిడిపిలోకి రాజమోహన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రముఖ దళిత యువ నాయకుడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసిపి నాయకులు పేటేటి రాజమోహన్ శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆధ్వర్యంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాజమోహన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడ: అంగన్‌వాడీల 32వ రోజు సమ్మెలో భాగంగా 24 గంటల దీక్షలు శుక్రవారం నాటికి 8వ రోజుకు చేరాయి. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ మంజూరు చేయాలని అంగన్‌వాడీలు నినాదాలు చేశారు. ఈ దీక్షల కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు టి గజలక్ష్మీ అధ్యక్షత వహించారు. కార్యక్రమానుద్దేశించి ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ గత 32 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి పట్టినట్లుగా లేదని ఆరోపించారు. అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడినా, సదరు లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని అన్నారు. అంగన్‌వాడీల సహనాన్ని పరీక్షించవద్దని, న్యాయమైన వారి డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి వాణిశ్రీ, రాష్ట్ర అధ్యక్షులు జి బేబిరాణి, ఐఎఫ్‌టియు నాయకులు హరికృష్ణ, గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఉమాశకర్, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, ఉమాదేవి, యల్లారాణి, జయనీరత్నకుమారి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ కమల తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద ముగ్గులతో, ఆట, పాటలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, బి రాము, రావెళ్ల శేషు, ఏం స్వామి, అంగన్వాడి యూనియన్ నాయకులు టి మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మీ, మేరి, లీల జానమ్మ, ఉమారాణి, ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన సమ్మెలో పాల్గొన్న మైలవరం చెందిన అంగన్వాడి హెల్పర్ కళ్లు తిరిగి పడిపోవడంతో మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం, జి కొండూరు మండలాల సిఐటియు కార్యదర్శులు సిహెచ్ సుధాకర్, కే బాలకృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి రావు రమేష్‌బాబు పాల్గొన్నారు. **తిరువూరు:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బలగాని వెంకటేశ్వరావు, యూనియన్ నాయకులు ఎన్.నాగమణి, సుజాత, షాజ బేగం, కస్తూరి, బనవతు జ్యోతి, ఉష, రాణి, కుమారి,జయ, పద్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామలో పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్, కొల్లి సరళ, సుజాత, మహాలక్ష్మి, వేణు, విజయ, పుల్లమ్మ, రాణి, వనిత, వాసవి తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...


మైలవరంలో...


నందిగామలో...



తిరువూరులో...

విహెచ్‌ఎ శ్యామ్‌ను బదిలీ చేయాలి

వ్యవసాయ సలహా మండలి తీర్మానం



మాట్లాడుతున్న నాగిరెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామ సచివాలయ రైతులకు అందుబాటులో ఉండని ఉద్యాన సహాయకుడు (విహెచ్‌ఎ) విక్టర్ శ్యామ్‌ను తక్షణమే పంపేయాలని మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. నున్నలో సుమారు 2,500 ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోటలతోపాటు ఇతర ఉద్యాన పంటలను రైతులు సాగు చేస్తున్నా, విహెచ్‌ఎ శ్యామ్ అందుబాటులో లేకపోవడంపై రైతులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారుల నుంచి హెచ్చరికలు వచ్చినప్పటికీ, శ్యామ్ పనితీరులో మార్పు రాకపోవడంతో తక్షణమే బదిలీ చేయాలంటూ వ్యవసాయ సలహా మండలి సమావేశం తీర్మానం చేసింది. మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి అధ్యక్షతన సమావేశం శుక్రవారం నున్న ఆర్‌బికె-2లో జరిగింది. సమావేశంలోనూ రైతులు విహెచ్‌ఎపై ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి బి రంగనాథ బాబు, ఉద్యాన అధికారి పరమేశ్వరరెడ్డి, నున్న పిఎసిఎస్ అధ్యక్షుడు పోలారెడ్డి చంద్రారెడ్డి (ప్రభాకర్‌రెడ్డి), డైరెక్టర్ భీమవరపు ముత్తారెడ్డి పాల్గొన్నారు.

ఆసిఫ్‌కు బిసిల మద్దతు


ప్రజాశక్తి-వన్‌టౌన్

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ షేక్ ఆసిఫ్‌కు బీసీల మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మారేష్ అన్నారు. శుక్రవారం విజయవాడ పంజా సెంటర్లోని ఆసీఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మనస్సులు గెలుసుచుకున్నారు కాబట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆసీఫ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారన్నారు. ఆసీఫ్ మాట్లాడుతూ బీసీలకు సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. బీసీలంతా తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్ అర్షద్, వైసీపీ నేత మండలి శ్రీను, బీసీ నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధికి చిరునామా నందిగామ : జోగి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ అభివృద్ధికి చిరునామాగా మారిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ పట్టణంలో రూ.22 లక్షల వ్యయంతో ఆధునీకరించిన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ భవన్ , రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్, జగనన్న వాక్ వేను ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగనన్న ప్రతి ఇంటికి సంక్షేమ అందిస్తుంటే, నందిగామ ఎమ్మెల్యే పట్టణాన్ని అభివద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. మురుగునీరు పారే డ్రైనేజీన రాష్ట్రంలోనూ ఎక్కడా లేనివిధంగా అద్భుత ఆలోచనతో ఎమ్మెల్యే సహకారంతో వాక్ వే గా తీర్చిదిద్దిన ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా, కమిషనర్ డాక్టర్ జయరాం, కౌన్సిలర్ యాకూబ్ అలీలను ప్రత్యేకంగా అభినందించారు. అతి త్వరలోనే ముస్లిం షాది ఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, కమిషనర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న జోగి రమేష్

32వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కష్ణా కలక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 32 వ రోజుకు చేరుకుంది. అలాగే 24 గంటల రిలే నిరాహారదీక్షలు ఏడో రోజు కు చేరు కున్నాయి. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ.రమాదేవి మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు వాటిని అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే వాటిని పరిష్కరించకుండా అనేక రకాలుగా బెదిరింపులకు పాల్పడడం శోచనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్ వాడి కార్యకర్తలకు, ఆయలకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను భోగి మంటల్లో వేసి తగుల బెట్టి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సమ్మెలో సెక్టార్ అధ్యక్ష ,కార్యదర్శులు నాంచారమ్మ, పి.రెజీనా రాణి,సభ్యులు కే కె.లక్ష్మి ,సుజాత, సౌజన్య, విటలేశ్వరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** అంగన్వాడి కార్యకర్తల చేస్తున్న సమ్మె న్యాయమైందని ప్రభుత్వాలు వెంటనే స్పందించి అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం అంగనవాడి పోరాటానికి మద్దతుగా సంఘీభావ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఉయ్యూరు పట్నంలో ఆటో కార్మికులతో సంతకాల సేకరణ చేశారు. అనంతరం వెంకటేశ్వర మాట్లాడుతూ అంగనవాడి కార్యకర్తల సమ్మె నేటికీ 32 రోజులకు చేరుకుందని ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడంలో వెనకబడి ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి ఆదిశేషు ధో నే సహదేవుడు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కే పాములమ్మ కాశీ హంస, కె విజయరాణి, ఎం సుధారాణి ,తదితరులు పాల్గొని సమ్మె నిర్వహించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** అంగన్వాడీల ఆందోళన కార్యక్రమం గన్నవరంలో కొనసాగుతోంది. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుంచి వందలాదిమంది అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని చెబుతున్నారు. సిఐటియు నాయకత్వం వీరికి మద్దతుగా నిలబడుతోంది. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ముందు అంగన్‌వాడీలు చేస్తున్న 32వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాజేష్ మద్దతు తెలియజేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రులో సమ్మె శిబిరాన్ని ప్రాజెక్టు నాయకులు కే ఉమారాణి ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు యం విజయశ్రీ. సిహెచ్ మైథిలి, కె రమాదేవి శిబిరాన్ని సందర్శించి అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేశారు. శిబిర నిర్వహణకు సంఘీభావంగా 6000 రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం దీక్ష విరమింప చేశారు. ప్రాజెక్ట్ నాయకుల పద్మజ, చిన్నారి. రాజేశ్వరి.వాణి తదితరులు పాల్గొన్నారు. **సంతకాలు, నిధి సేకరణ :** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జగనన్నకు చెబుదాం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సంతకాలు, నిధిని సేకరించారు. కానూరు మున్సిపల్ కార్మికులను, తాడిగడప ఆటో కార్మికులను, తాడిగడప మున్సిపల్ కార్మికులను కలిశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, కానూరు ఆటోనగర్ సిఐటియు నాయకులు దిసరి సింహాచలం, తాడిగడప మున్సిపాలిటీ వర్కర్స్ సిఐటియు నాయకులు తమ్మిశెట్టి దుర్గారావు, తాడిగడప ఆటో వర్కర్స్ సిఐటియ నాయకులు గొలుసు వీరయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు విధులకు హాజరు కావాలని ఎంపీడీఓ టి.అనూహ్య కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజులుగా మండల కేంద్రమైె మొవ్వ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఘంటసాల, మొవ్వ, చల్లపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్నా చేస్తున్న అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడి సమ్మె విరమింప చేయాలని సంబంధిత మండల ఎంపీడీఓలు, తహశీల్దార్‌లకు తెలిపారు. దీనితో మొవ్వ ఐసీడీస్ కార్యా లయం వద్ద సమ్మె చేస్తున్న ఘంటసాల మండలంకు చెందిన అంగన్వాడీ సిబ్బందితో ఎంపీడీఓ అనూహ్య మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం నుంచి విధులకు హాజరు కావాలని కోరారు.



మచిలీపట్నంలో...



అవనిగడ్డలో...



గన్నవరంలో...



కంకిపాడులో...



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాదాల తదితరులు



ఘంటసాలలో...



నూతన కార్యవర్గం

గన్నవరం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శుక్రవారం బాధ్యతలు స్వీకరించింది. స్థానిక మార్కెట్ యార్డులో ఏఎంసీ ఛైర్మన్ తోట కరుణ, వైస్ ఛైర్మన్ నాగనబోయిన బాలమధురశ్రీ, మరో 14 మందితో కూడిన కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటీ 9వ అధ్యక్షురాలుగా కరుణ పని చేయనున్నారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ తోట కరుణ, వెంకయ్య దంపతులను పాలకవర్గంతో పాటు ఏఎంసీ అధికారులు, సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని రైతాంగానికి మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పంట పొలాలకు వెళ్లే డొంక రోడ్ల అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రైతులకు అవసరాలకు అనుగణంగా గిడ్డంగులను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అన్నదాతలకు సేవా చేసుకునే గొప్ప అవకాశం కల్పించిన సీఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌కు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలియజేశారు. మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఏఎంసీ ప్రత్యేక కార్యదర్థి ఏ. కిషోర్, ఏఎంసీ గ్రేడ్-3 కార్యదరి పి. జ్యోతి, సర్పంచి నిడమర్తి సౌజన్య, పార్టీ నాయకులు తోట వెంకయ్య, నాగనబోయిన గిరీష్ రాజు, పామర్తి మాధవ పాల్గొన్నారు.

పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: పుట్ట గుంట సతీష్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని వైద్యాధికారిణి ఎం.జె. మంజూష అన్నారు. మండల కేంద్రమైన బాపులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల కోసం వచ్చే వద్ధులు, దివ్యాంగులు వీల్ ఛైర్ లేకపోవడం వలన వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొన్న పుట్టగుంట సతీష్ కుమార్ హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ సత్వరమే రెండు వీల్ ఛైర్లు కొనుగోలు చేసి శుక్రవారంమంజూషకు అందజేశారు. ఈ సందర్భంగా మంజూష మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా పుట్టగుంట విశేషమైన సేవలందించారని వద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా తన వంతు సాయాన్ని అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నాయకులు స్వామి, తాడి రంగారావు, వేగిరెడ్డి నరసింహమూర్తి, బోయపాటి ప్రసాద్,జర్నలిస్ట్ నాయకులు చలమలశెట్టి శ్యామ్, మేడేపూడి రాజా పాల్గొన్నారు.



వీల్‌చైర్లు అందజేస్తున్న పుట్టగుంట

300 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి : పేదలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎంపీపీ కోట విజయ రాధిక సూచించారు. శుక్రవారం చల్లపల్లి ఎస్టీ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు తరలివచ్చి దాదాపు 300 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చేకు చిన్నరాట్నాలు, పీఏసీఎస్ ఛైర్మన్ పాగోలు నాగ సీతా రామారావు (ఫణి), వైసీపీ నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, ఈఓఆర్డి బూరేపల్లి అశోక్, పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేటి నుంచి జోసఫ్ తంబి తిరునాళ్ల

ప్రజాశక్తి-ఉంగుటూరు : జోసఫ్ తంబి పుణ్యక్షేత్ర తిరునాళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు పెద్దావుటపల్లి విచారణ గురువులు, పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ పాలడుగు జోసఫ్ అన్నారు. శనివారం నుంచి మూడురోజులపాటు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జోసఫ్ తంబి 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నవదిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను కడప మేత్రాసనం, కమలాపురం విచారణ గురువులు రెవ, ఫాదర్ బుడ్డాయపల్లి సతీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు పాలడుగు జోసఫ్ మాట్లాడుతూ తంబి ఉత్సవాలకు వచ్చే భక్తులకు, విశ్వాసులకు యాత్రికులకు ఎవరికీ ఏ విధమైన ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తంబి సమాధిని,గహాన్ని, దేవాలయాన్ని సందర్శించి ప్రార్ధనలు చేసుకొనుటకు అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తుల రద్దీ కనుగుణంగా బారికేడ్లను ఏర్పాటు చేశామని అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది, వాలంటీర్లు, సంఘస్తుల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



సచివాలయాల ద్వారా మెరుగైన పాలన : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన పాలనను వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని పామర్రు నియోజకవర్గం ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని బొడ్డపాడు గ్రామంలో శుక్రవారం ఆయన నూతన సచివాలయ భవన నిర్మాణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచి మూడే శివ శంకర రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందుబాటులోకి తెచ్చి ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి, నూతన ప్రజాపాలనను ప్రారంభించారని అన్నారు. ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ దారం రోజా రాణి, చిన్నపలపాక సర్పంచి ఆరేపల్లి శివరామకష్ణ(రాము), చినపులిపాక మాజీ సర్పంచి ఆరే పల్లి జగన్మోహన్రావు, ఎంపీడీవో స్వర్ణలత పాల్గొన్నారు.



అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో మోడల్ నమూనా పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న దష్ట్యా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రం ఎలా ఉంటుంది ఎలా ఓటు వేయాలి అనే విషయాలపై ప్రాక్టికల్ గా అవగాహన కలిగించేందుకు మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రంలో ఓటర్లకు ఓటు ఎలా వేయాలో శిక్షణ ఇస్తామని, పోలింగ్ కేంద్రంలో ఏమేమి ఉంటాయో తెలుసుకోవచ్చన్నారు.ఈ కేంద్రం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.



ఆర్ట్ కాంటెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో యంగ్ ఇండియన్స్ సంస్థ సహకారంతో ఈనెల 28న నిర్వహించనున్న 'చిత్రకళా తపస్వి' వేముల కామేశ్వరరావు ఆర్ట్ కాంటెస్ట్ పోస్టర్‌ను శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేముల కామేశ్వరరావు మనుమరాలు సాయి ప్రజ్ఞ, అంతర్జాతీయ చిత్రకారుడు మార్లపూడి ఉదయ్ కుమార్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు సునీల్ కుమార్ అనుమకొండ, ఉపాధ్యక్షుడు గిరిధర్ అరసవల్లి, జనరల్ సెక్రటరీ స్ఫూర్తి శ్రీనివాస్, జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, టీం మెంబర్లు శ్రావణ్ కుమార్, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని లెనిన్ సెంటరులో శనివారం సాయంత్రం 5 గంటలకు పాలస్తీనాకు సంఘీభావంగా నిరసన ప్రదర్శన జరుగుతుందని ఎపి పాలస్తీనా సంఘీభావ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గాజాపై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ జరిగే ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, అభ్యుదయ వాదులు, ప్రజాస్వామ్యవాదులంతా పాల్గొనాలని కమిటీ కోరింది.

నేడు 'సాక' పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి - విజయవాడ : జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యాన శనివారం సాయంత్రం 6 గంటలకు 'సాక' పుస్తక పరిచయ సభ జరుగుతుంది. అనిల్ డ్యాని అధ్యక్షతన రాఘవయ్యపార్కు సమీపంలోని బాలోత్సవ్ భవన్‌లో జరిగే ఈ సభలో చల్లపల్లి స్వరూపరాణి, వేంపల్లె షరీఫ్, వొరప్రసాద్, సిద్దెంకి యాదగిరి, గుడిపల్లి నిరంజన్, తప్పెట ఓదయ్య పాల్గొంటారు.

సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ప్రజాశక్తి - ఉంగుటూరు : వృత్తి పరంగా మనం ఏ ప్రదేశంలో ఉన్నప్పటికీ సంక్రాంతి పండుగకు మాత్రం సొంత గ్రామానికి చేరుకుని చిన్ననాటి జ్ఞాపకాలు స్మరించుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునే ఏకైక పండుగే సంక్రాంతి అని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ సంక్రాంతి అంటే సంస్కృతీ సాంప్రదాయాలకు పెట్టింది పేరని అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు వారికి అతి పెద్ద పండుగ సంక్రాంతి అని, కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల కలయికతో ఈ వేడుకలను స్వర్ణ భారతి ట్రస్ట్‌లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తొలుత ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు, టిటిడి ఆస్థాన విద్వాంసులు వేదవ్యాస ఆనంద బట్టర్, ప్రముఖ గాయకురాలు ఎస్పీ శైలజ వంటి



వారు సంక్రాంతి పండుగ విశిష్టతను తమ ప్రవచనాలు, పాటల ద్వారా వివరించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, వెంకయ్యనాయుడు సతీమణి ఉషా, స్వర్ణ భారతి ట్రస్ట్ ఎండీ దీపావెంకట్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, రైతు నేస్తం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపి మాగంటి బాబు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, ట్రస్ట్ సభ్యులు సిహెచ్ ప్రసాద్, ఎం.ప్రభాకరరావు, ఎం.రాజయ్య, ఎ అశోక్, విశ్వనాథ్, టి క్రిష్ణప్రసాద్‌పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్‌కు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ ఆటోనగర్లో రూ.3.38 లక్షలతో ఏర్పాటు చేసిన ఆరు లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ఆమెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని నాని, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



19న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు విస్తృత ఏర్పాట్లు : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్య మైదానంలో చేపట్టిన 125 అడుగుల డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 19న జరగనున్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహణపై శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. సీపీ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీసీపీ విశాల్ గున్ని, సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులతో కలిసి కార్యక్రమానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. విగ్రహావిష్కరణ అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈసమావేశంలో డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, డీసీపీలు వి.అజిత, చక్రవర్తి, ఆర్ అండ్ బీ ఎస్ఈ వీకే విజయశ్రీ, వీఎంసీ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈఈ ఎల్.రమాదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు బహిరంగ సభ జరగే ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియాన్ని పరిశీలించారు. విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఈనెల 17, 18వ తేదీల్లో మానవహారాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జీవితచరిత్రపై లఘు చిత్రాలను ప్రదర్శించి ప్రజలను చైతన్యవంతులను చేయనున్నామన్నారు. కళాశాలల్లో చర్చలు, ఇష్టాగోష్టిలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మండల స్థాయిలో, జిల్లా ప్రధాన కేంద్రంలో ఈనెల 18వ తేదీ వరకు రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవంపై ప్రసారమాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

CHANGE OF NAME

I **MOHAMMED SYEADA FARHAD** (Old Name), D/o. Mohammed Ishaq Miya, R/o. D.No. Plot No.9, Sector 4, Road No.4, Lotus Land Mark, Ayodhya Nagar, Vijayawada, A.P. I have changed my name as **MOHAMMAD SYEDA FARHAD**, D/o. Mohammed Ishaq Miya. Hereafter my name is known as **MOHAMMAD SYEDA FARHAD (New Name)**, D/o. Mohammed Ishaq Miya.

ప్రకటన

నా క్లయింటు కందుల యుగంధర్ రెడ్డి గారి కుమారుడు కందుల రంగారెడ్డి గారి ఆస్తి, నున్న గ్రామం వాది తరఫున లీగల్ ప్రకటన.

నా క్లయింటు ది. 30-11-2005 సంIIలో నున్న గ్రామంలోని ఆర్.యస్.నెం. 600 దాకలా 350 చ.గ. ఇంటి స్థలము కొనుగోలు చేసి రిజిష్టర్ చేయించుకున్నారు. రిజిష్టర్డు డాక్యుమెంట్‌నెం. 6063/2000. ఇప్పుడు ఆస్తిని సేల్ చేయుటకు ప్రయత్నించు సమయమున ఆ డాక్యుమెంట్‌ను జిరాక్స్ నిమిత్తం ది.5-1-2024న విజయవాడ, నక్కల్‌రోడ్డు, సూర్యారావుపేట కు తీసుకువెళ్లు సమయంలో డాక్యుమెంట్ గల బ్యాగ్ జారిపోయినది. ఆ బ్యాగ్‌లో ఒరిజినల్ డాక్యుమెంట్ వున్నది. పరిసర ప్రాంతాల్లో ఎంత విచారించినా బ్యాగ్ దొరకలేదు. కావున మరుసటి రోజున పోలీస్‌స్టేషన్‌లో కంప్లయింట్ ఇవ్వటం జరిగింది.

షెడ్యూల్ : ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలంలో చేరిన నున్న గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన సర్వే నెం. 600 దాఖలా 350 చ.గ.లు స్థిరాస్తి. కావున యీ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు. అందచేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

గుంటక ప్రసాద్‌రెడ్డి,
అడ్వకేట్ అండ్ నోటరీ,
డోర్ నెం. 10-42ఎ, తూర్పు రామాలయం వద్ద,
నున్న - 521212, విజయవాడ రూరల్.

నున్న, **సెల్ : 8639144503.**

తేది : 10-1-2024

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. నెం. 149/2018

బిట్వీన్ :

బసవాని భూలక్ష్మి .... వాది

మరియు

మోకా కృష్ణమూర్తి (డైడ్) & వగైరా ...ప్రతివాదులు

టు :

5 మరియు 7వ ప్రతివాదులు:

5వ ప్రతివాది : శ్రీ మోకా శేఖర్, తండ్రి: (లేటు) కృష్ణమూర్తి, ఫ్లాట్ నెం.301, శారదా హైస్కూల్ దగ్గర, కుకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.

7వ ప్రతివాది : శ్రీమతి బొమ్మిడి శైలజ, భర్త : ప్రసాద్, కేరాఫ్. మోకా రామలక్ష్మి, మాట్లం గ్రామం, కృత్తివెన్ను మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో 5 మరియు 7వ ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం ది. 25-01-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 25-01-2024

S.నగధరనాథ్

మచిలీపట్నం **వాది తరపున అడ్వకేట్**

ది.10-01-2024 **మచిలీపట్నం.**

మొదటిపేజీ తరువాయి

సీట్లు...ఫీట్లు

మచిలీపట్నం ఎంపి బాలశౌరి పేరును మాత్రం జాబితాలో లేదు. బందరు పార్లమెంట్ పరిధిలోని అధికార పార్టీకి చెందిన కొందరు సిట్టింగ్ ఎంఎల్‌ఎలు బాలశౌరిని ఇన్చార్జిగా ప్రకటించకుండా అడ్డుకుంటున్నారని చర్చించుకుంటున్నారు. తన నియోజకవర్గ పరిధిలో ఎంపి బాలశౌరి తనకంటూ ఓ ప్రత్యేక అనుచర గణాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆయనకు ఈసారి టికెట్ ఇవ్వకుంటే పార్టీని వీడటానికి వారు సిద్ధపడుతున్నట్లు తెలిసింది.

కృష్ణాజిల్లాలోని మూడు స్థానాలకు ఇన్చార్జుల నియామకం పూర్తి

వైసిపి అధిష్టానం కృష్ణాజిల్లా మచిలీపట్నం, పెడన, పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్చార్జులను ప్రకటించింది. గుడివాడ, గన్నవరం, పామర్రు, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంకా ప్రకటించాల్సి ఉంది. అవనిగడ్డ సిట్టింగ్ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్‌బాబును శుక్రవారం తాడేపల్లిలోని సిఎంఒ కార్యాలయానికి పిలిపించారు. మరి ఆయనతో అధిష్టానం ఏం చర్చించిందనేది తెలియాల్సి ఉంది. అవనిగడ్డ ఇన్చార్జిని మారుస్తారనే చర్చ జరుగుతోంది.

టిడిపి పెనమలూరు టికెట్‌పై సారథి గురి !

వైసిపిపై అసంతృప్తితో ఉన్న పెనమలూరు సిట్టింగ్ ఎంఎల్‌ఎ కొలుసు పార్థసారథి టిడిపిలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది. టిడిపి అధిష్టానం ఇప్పటికే ఆయనకు రాయబారం పంపింది. ఈనెల 18న గుడివాడలో జరిగే బహిరంగ సభలో చంద్రబాబు సమక్షంలో సారథి టిడిపిలో చేరతారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే గన్నవరం, గుడివాడ, నూజివీడు అసెంబ్లీ స్థానాల్లో ఎక్కడి నుండైనా పోటీకి అవకాశం కల్పిస్తామని టిడిపి అధిష్టానం చేసిన ప్రతిపాదనలు సారథి తిరస్కరించినట్లు తెలుస్తోంది. పెనమలూరు అభ్యర్థిగా అవకాశం కల్పిస్తేనే ఆ పార్టీలో చేరడానికి సుముఖత వ్యక్తం చేశారని ఆయన అనుచరులు చెబుతున్నారు. అయితే పెనమలూరు మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి నేత బోడే ప్రసాద్ శుక్రవారం తన అనుచరులతో సమావేశమై సారథికి ఇక్కడి సీటు ఇస్తే సహించేదిలేదని టిడిపి అధిష్టానానికి తేల్చిచెబుతున్నట్లు తెలిసింది. తన అనుచరుల నిర్ణయం మేరకు నిర్ణయం తీసుకుంటానని హెచ్చరించినట్లు తెలిసింది. ఏదిఏమైనా ఐ ప్యాక్ సర్వేలను ఆధారంగా చేసుకుని అభ్యర్థులను ప్రకటిస్తున్న వైసిపి అధిష్టానం పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో అంతర్గత కలహాలను అధిగమించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటుందనేది వేచి చూడాల్సిందే.

కోడి పందేలకు బరులు

అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం గమనార్హం.

నున్నలోనూ పందేల నిర్వహించే యోచన

ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అధికార వైసిపికి చెందిన నాయకులు నున్నలోనూ ఈ సంవత్సరం కోడి పందేలు నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఒక వైసిపి నాయకుడు, మండల నాయకుల సహకారంతో పందేలు నిర్వహించాలని చూస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే పందేల నిర్వాహకులు, పందెం రాయుళ్లతో ఆ వైసిపి నేత చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. మూడు దశాబ్దాలకుపైగా నున్నలో కోడి పందేలు జరగడంలేదు. రాష్ట్ర విభజన తర్వా 2015, 2016లో పందేలు నిర్వహించగా, ఆ తర్వాత ఎక్కడా పందేలకు అనుమతి ఇవ్వలేదు. అన్ని గ్రామాలలో పందేలకు అనుమతిస్తున్న పోలీసులు, నున్నలో ఎందుకు ఇవ్వరని అధికార పార్టీ నాయకులు నిలదీస్తున్నట్లు తెలిసింది. ఒకరిద్దరు నాయకులు స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో మాట్లాడి పందేలు నిర్వహించేలా చూస్తామని పందెం రాయుళ్లకు భరోసా ఇస్తున్నట్లు సమాచారం.

తిరువూరులో

సంక్రాంతికి కోడి పందేల నిర్వహణను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని పోలీసులు చేసిన హెచ్చరికలు ఉత్తుత్తివేనని అర్థమవుతోంది. ఎప్పటిలాగే పందెం నిర్వాహకురాలు తిరువూరు మామిడి తోటల్లో పందేలు నిర్వహించేందుకు బరులు సిద్ధం చేస్తున్నారు. కోడి పుంజులు, టెంట్లు, ఫ్లడ్ లైట్లు, విచ్చలవిడిగా మద్యం, మాంసాహారం, సేద తీరేందుకు వసతి ఏర్పాట్లలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు. తిరువూరులోని ముత్తగూడెం చెక్‌పోస్టు సమీపంలో, ముత్తగూడెం సరిహద్దులో గల మామిడి తోటల్లో, మల్లేల, కాకర్ల గ్రామాల్లో భారీ స్థాయిలో బరులు సిద్ధం చేస్తున్నారు. పోలీసులు మాత్రం ఇవేమీ తెలియనట్లుగా వ్యవహ రిస్తున్నారు. పందెం రాయుళ్ల నుండి పెద్దఎత్తున ముడుపులు రావటం కోసమే పోలీసులు ఈవిధమైన హెచ్చరికలు చేస్తుంటారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

పల్లెకు పోదాం..!

ఒక్కో వాహనం ముందుకు కదలడానికి 5 నుంచి 10 నిమిషాల సమయం పడుతోంది. దీంతో టోల్‌ఫ్లాజా వద్ద వాహనాలు కిలోమీటరు మేర బారులు తీరాయి.

టోల్‌ప్లాజా వద్ద పోలీసుల బందోబస్తు

ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కంచికచర్ల ఎస్ఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. టోల్ రుసుము వసూలుకు ఎక్కువ సమయం పట్టకుండా అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు కార్ల రద్దీ పెరగడంతో నందిగామ, కంచికచర్ల పట్టణాలు ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకున్నాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ పరిసర ప్రాంతాలకు చెందిన వాహనాలు 10 వేలకు పైగా వచ్చాయి. జాతీయ రహదారిపై నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నంతోపాటు విజయవాడ నగరంలో వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒకేసారి వందల సంఖ్యలో కార్లు రావటంతో రోడ్డు దాటడానికి పాదచారులకు 10 నిమిషాలు పట్టింది.

స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

అన్ని రంగాల్లో తమ ప్రాముఖ్యతను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, రామకృష్ణ మిషన్ స్వామిజీ తాతా మహారాజ్ మాట్లాడారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన యువజనోత్సవాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. అలాగే యువజన శాఖ ఆధ్వర్యంలో అధికారులు మంత్రి రోజాను ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది మన రాష్ట్రం సాధించిన లార్జెస్ట్ యూత్ ఐకాన్ ఫెస్టివల్ అవార్డును మంత్రి రోజా...యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్నకు అందచేశారు. వేదికపై చెస్ మాస్టర్ ఎం.లలిత్ బాబును మంత్రి రోజా శాలువా, పూలామాలలతో ఘనంగా సత్కరించారు. యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కె.శారదాదేవి, డిప్యూటీ మేయర్ ఎ.శైలజారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్.ఆసీఫ్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పి.మహేష్ పాల్గొన్నారు.

గన్నవరంలో గెలుపు ఖాయం : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైసీపీ నుంచి గన్నవరంలో ఎవరిని రంగంలోకి దింపిన గెలిచేది తానేనని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు చెప్పారు. శుక్రవారం గన్నవరంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల గందరగోళానికి వైసిపి ట్రాన్సర్ల రాజకీయం ఆడుతుందని, అయితే ప్రజలు స్పష్టమైన ఆలోచనతో ఉన్నారని, ఈసారి వైసీపీ అధికారం చేపట్టబోదని చెప్పారు. ఎమ్మెల్యేలను, మంత్రులను మార్చడం వల్ల టిడిపికి అనుకూలిస్తుందన్నారు.

పోలింగ్ శాతం పెంపునకు నాయకులు సహకరించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాబోయే ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంపునకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు కోరారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం, ఎన్నికల ముందస్తు కార్యక్రమాలపై తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈనెల 22 నాటికి ఫోటో ఓటర్ల తుది జాబితా ప్రకటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 1763 పోలింగ్ కేంద్రాలు (1012 ప్రదేశాలలో)ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మరికొన్ని పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు వాటిని గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిపారు.పోలింగ్ ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి గ్రామంలో ఈవీఎం ల ద్వారా ఓటు వేయడం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈనెల 25 తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని యువ ఓటర్లకు ఓటింగ్ పట్ల అవగాహన కల్పించుటకు వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్దిరోజా, వైఎస్ఆర్సిపి, టిడిపి, ఐ ఎన్ సి, బిఎస్పి ప్రతినిధులు షేక్ సిలార్ దాదా, దిలీప్, సత్యనారాయణ, బాలాజీ కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్, డిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎఇ సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మెయింటినెన్స్ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు.

మంగినపూడి బీచ్ అభివృద్ధికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మంగినపూడి బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు గల అవకాశాలు పరిశీలించి ఆ మేరకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు సూచించారు. శుక్రవారం మంగినపూడి బీచ్‌ను అధికారులతో కలసి సందర్శించారు. విశాఖ నుంచి విచ్చేసిన సన్ రే రిసార్ట్స్ అధినేత ఐ.ఏ. రాజా వర్మ (రాజాబాబు) కలెక్టర్ వెంట ఉన్నారు. మంగినపూడి బీచ్ లో చేపట్టవలసిన గ్రీనరీ, లైటింగ్ తదితర అంశాలు కలెక్టర్ కు వివరించగా, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని పర్యాటక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రీనరీ ఏర్పాటుతోపాటు వాటరింగ్ కోసం వాటర్ సోర్స్ గురించి ఆరా తీశారు. సమీపంలో సంపు నిర్మించి, డ్రిప్ ఇరిగేషన్ విధానంలో వాటరింగ్ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా వేసవిలో బీచ్ లో నీడ పెంపొంది పర్యాటకులు వేసవిలో సేద తీరే


అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ రాజాబాబు

అవకాశం కలుగుతుందని, పర్యాటకుల సంఖ్య పెరిగి ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చెందగలదని అన్నారు. జిల్లా టూరిజం శాఖ జిల్లా మేనేజర్ జి. రామలక్ష్మణరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జే. జ్యోతి, విద్యుత్ శాఖ డీఈఈ ఎం శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ జవహర్ పాల్గొన్నారు.

యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి


గుడ్లవల్లేరులో...


ఉయ్యూరులో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్వామి వివేకానంద సూచించిన బాటలో యువత పయనించాలని గుడివాడ డి.ఎస్.పి పి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని సింగలూరు గ్రామంలో భాగ్యవిధాత ఛారిటబుల్ ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్ సింగలూరు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డియస్‌పి. పి.శ్రీకాంత్ విచ్చేశారు. స్వామి వివేకానంద చూపిన బాట యువతకు ఆదర్శనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల బాల బాలికలకు హైదరాబాద్ చెందిన శుభం చిల్డ్రన్స్ వేర్ అధినేత కోసిక కష్ణ సౌజన్యతో దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ జిఇసి ప్రిన్సిపాల్ బి కరుణ కుమార్, భాగ్యవిధాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బండారు శ్యాం కుమార్, ఎస్పై జి సత్యనారాయణ శ్రీనివాసరావు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక పెద్దఎరికి పాడలోని చరణ్ పబ్లిక్ స్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి యువ చైతన్య ఎన్విరాన్మెంటల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు మాదాసు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతిని పురష్కరించుకుని వృద్ధులు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వాకర్స్ మహిళా అధ్యక్షురాలు జేవీఎల్ కుమారి,వాకర్స్ అధ్యక్షులు పామర్తి కేశవరావు, మాల్యాద్రి, రామిశెట్టి మురళీ, గడ్డం కృష్ణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలను అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. గాంధీ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వివేకానంద విగ్రహానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్ రామ్, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఘంటసాల కన్నయ్య, మెగావత్ గోపి బచ్చు, రఘునాథ ప్రసాద్ లింగం బాబురావు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు, ఎంపిటిసి సభ్యులు బప్పన భాను, వార్డు సభ్యులు కమ్మిలి సాయి భార్గవ జనసైనికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** దేశానికి ధర్మానికి ఉపయోగపడని ధనము, దేహము ఎంత పెరిగినా వథా అన్న స్వామి వివేకానంద వ్యాఖ్యలు స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో యువత ముందుగా నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యానించారు. వివేకానంద జయంతి జా తీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ఏజిఅండ్ఎస్ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, కార్యదర్శి భాను, మాజీ అధ్యక్షుడు జి వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, బాపిరాజు, కిషో ర్, వెంకటేశ్వరరావు, ప్రసాద్, ఆంజనేయులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని బాల భవన్ ఇండోర్ కోర్టులో శుక్రవారం జరిగిన మండల స్థాయి బాడ్మింటన్ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. నాకౌట్ విధానంలో జరిగిన బాడ్మింటన్ టోర్నీ లో పురుషుల ఛాంపియన్షిప్ ని అరిసేపల్లి సచివాలయం కైవసం చేసుకోగా మహిళల విభాగంలో బోగిరెడ్డిపల్లి సచివాలయం జట్టు విజేతగా నిలిచింది. ముందుగా మహిళల విభాగంలో నిర్వహించిన పోటీల్లో బోగిరెడ్డిపల్లి, కోన జట్లు చక్కని ఆటతీరు ప్రదర్శించి ఫైనల్‌లోకి ప్రవేశించాయి. తుదిపోరులో బోగిరెడ్డిపల్లి జట్టు అద్భుత ప్రదర్శన కనబరచి 21-16 స్కోరుతో కోన జట్టు పై విజయం సాధించి నియోజకవర్గ స్థాయి పోటీల్లోకి ప్రవేశించింది. అనంతరం జరిగిన పురుషుల పోటీల్లో అరిసేపల్లి సచివాలయం జట్టు దూకుడైన ఆట తీరుతో ప్రత్యర్థి జట్లు అన్నింటిని మట్టి కరిపించి ఫైనల్ కి చేరుకుంది. ఫైనల్ లో తాళ్లపాలెం-1, అరిసేపల్లి జట్లు తలపడగా అరిసేపల్లి జట్టు 21-13 స్కోరు తేడాతో తాళ్లపాలెం -1 జట్టు పై విజయ


చల్లపల్లిలో పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

సాధించి నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. విజేతలను ఎంపీడీఓ బాలకష్ణారావు, ఈ ఒ పి ఆర్ డి నరసింహారావు,పంచాయతీ కార్యదర్సులు వి రాంబాబు తదతరులు అభినందించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన పురుషుల కబడ్డీ విభాగానికి సంబంధించి సూరంపల్లి జట్టు బుద్ధవరం జట్టుపై గెలిచింది. అలాగే పురుషోత్తపట్నం జట్టు సావారిగూడెం పై సూరంపల్లి, తెంపల్లి పై ముస్తాబాద, వీరపనేనిగూడెం పై బుద్ధవరం జట్టు చిన్న ఆవుటపల్లి జట్టు పై గెలిచింది. అలాగే మహిళల విభాగంలో గన్నవరం జట్టు చిక్కవరంపై, వీరపనేనిగూడెం జట్టు చిన్న ఆవుటపల్లి పై గెలిచాయి. **ప్రజాశకి-చల్లపల్లి :** యువత క్రీడల్లో రాణించి ఎదగాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చేకు చిన్న రాట్నాలు తెలిపారు. శుక్రవారం చల్లపల్లి ఎస్.ఆర్.వై.ఎస్.పీ హైస్కూలులో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి అతిథులుగా విచ్చేసి పోటీలు ప్రారంభించారు. ఈఓఆర్డీ బూరేపల్లి అశోక్, ఈఓ పేర్ని మాధవేంద్రరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక ఇంజనీరింగ్ కాలేజీ నందు ఆడుదాం ఆంద్రా మండల స్థాయి ఆటల పోటిలలో భాగంగా ఖో-ఖో, బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఇఓపిఆర్‌డి వి.దిలీప్ కుమార్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ జె ఎల్ నరసింహారావు పాల్గొన్నారు.



టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : యార్లగడ్డ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: యువత భవిష్యత్తు వైసీపీ పాలకులు అంధకారంలోకి నెట్టారని పారిశ్రామిక రంగాన్ని అభివద్ధి చేసి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం టిడిపి తోనే సాధ్యమని గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం రంగయ్యఅప్పారావు పేట గ్రామంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలుస్తూ సేవలందించేందుకే రాజకీయాల్లో కొనసా గుతున్నానని, అక్రమార్జన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. స్థానిక నాయకులు దోనె అశోక్, లింగం బాబి, నర్రా శేషువర్ధన్, మున్నంగి బాబురావు, లింగం శ్రీధర్, వక్కలగడ్డ చంద్రశేఖర్ రాష్ట్ర టి.డి.పి నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని తొమ్మిదవ వార్డులో బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిప జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో హామీలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బచ్చు రఘునాథ్, బండే రాఘవ, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పోలీస్ స్టేషన్ లో సిఐ పి. కనకారావు ఆధ్వర్యంలో నాగరాజు, నవీన్, శ్రీనివాసరావు పర్యవేక్షణలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. యువతులు మహిళలు పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఇతర ప్రముఖులుపోటీలను తిలకించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1994-97 సంవత్సరాలలో డిగ్రీ చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక శుక్రవారం ఉత్సాహపూరితంగా సాగింది. హైదరాబాదుకు చెందిన అప్పికట్ల అప్పారావు, అవనిగడ్డ న్యాయవాది తిమ్మన సుబ్బారావుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు హాజరై ఆనాటి మధురస్మతులను కలబోసుకుని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి చరిత్ర అధ్యాపకులు కే సామిరెడ్డి, అర్థశాస్త్ర అధ్యాపకులు బి ఆర్ కే ప్రసాద్, చరిత్ర బి.ఎస్.ఆర్.వి ప్రసాద్, రాజనీతి అధ్యాపకులు ఎస్ జగన్ మోహన్ రావు లను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆహ్లాదంగా ఆత్మీయ కలయికలో అనుభూతులను కలబోసుకున్నారు

జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : రాష్ట్రాభివృద్ధి కోసం తపించే ప్రతి ఒక్కరూ టీడీపీ గెలుపు కోసం సైనికుడిలా పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకులు ఆళ్ళ గోపాల కష్ణారావు సూచించారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ ఎంపీటీసీ, మాజీ సైనికుడు పుసులూరి లక్ష్మీనారాయణ 70వ పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఆధ్వర్యంలో 70 కేజీల కేక్ను కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నారై తుమ్మల రాంబాబు, టీడీపీ రాష్ట్ర నాయకులు దొంతు చిన్నా, మూల్పూరి సాయి కళ్యాణి, జిల్లా నాయకులు గజ్జర్లపూడి బాబూరావు, దండు సుబ్రహ్మణ్యం రాజు, మొవ్వా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: సంక్రాంతి వేడుకలు శుక్రవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం క్రాంతి హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయ పద్ధతులలో నిర్వహించారు. ఎల్కేజీ యు.కే.జీ విద్యార్థిని విద్యార్థులకు భోగి పండ్ల కార్యక్రమం నిర్వహించారు. హరిదాసు పిట్టలదొర, జంగమదేవర వంటి వివిధ వేషధారణలో విద్యార్థులు అలరించారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత తెలిసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా తమ స్వహస్తాలతో పరమాన్నం తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్ పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ యూత్ ఫెస్టివల్ డే, సంక్రాంతి సంబరాలను ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, కృతి క్లబ్, ఐసీసీ సాహేలీ గర్ల్స్ క్లబ్, ఎన్సిసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు, రంగోలి, కైట్ ఫెస్టివల్, కరసాము, కోలాటం, హరిదాసు వేషధారణలతో పలువురిని అలరించారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి కళాశాల హానరీ చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు, ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డిలు పూలమాలలు వేసి వివేకానంద గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. **కంచికచర్ల:** పరిటాల పరిధిలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే అందరికి గుర్తుకు వచ్చేది రంగ వల్లులు, గాలి పటాలు, గంగిరెద్దుల వారు, హరి దాసులు అని, ప్రతి ఇంటిని, పశువులను అలంకరించటం జరుగుతుందని తెలిపారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కోలాటం, రంగవల్లుల, గంగిరెద్దుల కార్యక్రమం ఆకట్టుకుంది. కళాశాల విద్యార్థులు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





క్రాంతి హైస్కూల్లో



మైలవరంలో...



అమ్రితసాయిలో...



జాతీయస్థాయి పోటీలకు సాఫ్ట్ టెన్నిస్ జట్లు పయనం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మధ్యప్రదేశ్‌లోని దేవస్‌లో ఈ నెల 13 నుండి 17వ తేదీ వరకు జరుగనున్న 20వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్ సీనియర్ బాలబాలికల జట్లు పయనమయ్యాయని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దారం దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వల్లే శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, చైర్మన్ డి.నవీన్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అజీజ్ జట్టు సభ్యులకు క్రీడా దుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పురుషుల విభాగంలో ఎమ్.సుధానవ్ రవి నందన్, ఎమ్.హేమంత్ కుమార్ (నెల్లూరు), ఎస్.విహిత్ (కృష్ణా), బి.ఎమ్.ఎన్.వి.కార్తీక్ (ఎన్టీఆర్), పి.సూర్య ఆకాష్ (గుంటూరు), ఎస్.ఆరోన్ రోనాల్డీన్హో, వై.భాను ప్రకాష్ (అనంతపురం), జి.తేజ (శ్రీకాకుళం), మహిళల విభాగంలో ఎన్.అనూష, ఎమ్.భావన, పి.లావణ్య, ఏ.ఎస్.వైశాలి, ఏ.ఎస్.ఎమ్.వైష్ణవి (కృష్ణా), జి.మేధ శేషసాయి, ఎన్.విభావరి (కాకినాడ), సీహెచ్.అంజు ప్రియ (గుంటూరు) ఎంపికయ్యారు.

ఓలా ఎలక్ట్రిక్ ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఓలా ఎలక్ట్రిక్ సంస్థ వాహనాలపై ఫెస్టివల్ ఆఫర్లు ప్రకటించినట్లు సంస్థ షోరూమ్ ఇన్‌ఛార్జి కె.ఎం.కె.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఓలా ఎలక్ట్రిక్ బైక్‌లపై రూ. 15వేలు వరకు విలువైన ఫెస్టివల్ ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. ఈఆఫర్లు జనవరి 15వ తేద వరకు అమలులో ఉంటాయన్నారు. ఎస్1ప్రో, ఎస్1 ఎయిర్ కొనుగోలుపై రూ.6,999 వరకు ఆఫర్లతో పాటు బ్యాటరీ వారంటీ, మూడు వేల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్, ఆకర్షణీయమైన ఫైనాన్స్ డీల్ కూడా ఉంటుందన్నారు. ఎస్1 ఎక్స్ బైక్ రు. 20వేలు తగ్గింపుతో రూ.89,999కు అందుబాటులో ఉంటుందన్నారు. క్రెడిట్ కార్డు, ఇఎంఐతో రూ.5 వేల వరకు తగ్గింపు పొందవచ్చన్నారు. ఇతర ఫైనాన్స్ ఆఫర్లలో జీరో డౌన్ పేమెంట్, నోకాస్ట్ ఈఎంఐ, జీరో ప్రాసెసింగ్ ఫీజు ఉంటుందన్నారు. వివరాలకు దగ్గరలోని ఓలా ఎలక్ట్రిక్ షోరూమ్ నందు సంప్రదించవచ్చని తెలిపారు.

నేడు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-భవానీపురం: మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ సూచనల మేరకు శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి హెచ్‌బి కాలనీ, ట్రెండ్స్ ఎదురు రోడ్డులో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా రెండు గ్రాముల గోల్డ్ కాయిన్, రెండవ బహుమతిగా ఒక గ్రాము గోల్డ్ కాయిన్, మూడవ బహుమతిగా మిక్సీ అందచేస్తామని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతి అందచేస్తామన్నారు.పోటీలో పాల్గొనే మహిళలు ఎవరివారు ముగ్గు, రంగులు తెచ్చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కళ్లే లలిత పేరిట శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులు పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అమ్మ జ్ఞాపకాలు ఎన్నటికీ మరువలేనివని కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి, కళ్లే జయదుర్గ, మేఘవాణిలు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ అధ్యక్షులు కళ్లే నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొని, ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్, జి.ధ్రువన్ పాల్గొన్నారు.

సచివాలయ ఎస్‌సి ఉద్యోగి ప్రవీణ్‌పై దాడి హేయం

కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్రాంతి, నటరాజు

ప్రజాశక్తి-విజయవాడ: మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఎస్సీ ఉద్యోగి ప్రవీణ్ కుమార్‌పై అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరుల దాడిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండిమెడ క్రాంతి కుమార్, జి.నటరాజు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార పార్టీలోని ఆధిపత్య వర్గాల నేతలు ఎంఎల్‌ఎ అండచూసుకుని పెట్రేగిపోతున్నారని విమర్శించారు. విజయవాడ నగర పాలక సంస్థ పాలకవర్గం నిర్ణయం మేరకు వన్‌టౌన్ 50వ డివిజన్ 175 సచివాలయం పరిధిలో అక్రమ కట్టడాలను తొలగించారన్న ఆగ్రహంతో అధికార పార్టీ ఎంఎల్‌ఎ అనుచరులు మూకుమ్మడిగా వచ్చి సచివాలయ విధుల్లో ఉన్న ఎస్‌సి ఉద్యోగి పంది ప్రవీణ్ కుమార్‌పై దాడి చేసి కొట్టారని పేర్కొన్నారు. ఈ దాడిని కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అధికార పార్టీ నేతల దౌర్జన్యం కారణంగా మున్సిపల్, సచివాలయ సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్‌పై దాడి చేసిన వారిపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్మోహనరెడ్డి దష్టి సారించి దౌర్జన్యాలు చేసే నేతలను నివారించి ప్రజలకు రక్షణ కల్పించాలని సూచించారు. దాడులు పునరావృతమైతే దళిత, కార్మిక, ఉద్యోగ సంఘాలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎంఎల్‌ఎ అనుచరులను అరెస్టు చేయాలి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగరపాలక సంస్థ 50 డివిజన్ గొల్లపాలెం గట్టు 175 సచివాలయం పరిధిలో 23 గజాల స్థలంలో చిన్న ఇల్లు నిర్మించుకున్న భవన నిర్మాణ దారుడు నుండి డబ్బులు ఇప్పించని కారణంగా 175 సచివాలయ ప్లానింగ్ సెక్రటరీపై స్థానిక వైసిపి ఎమ్మెల్యే అనుచరులు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఓడిపోయిన వైసిపి అభ్యర్థి బంధువులు దాడి చేయడం, పరుష పదజాలంతో దళిత వర్గానికి చెందిన ప్లానింగ్ సెక్రెటరీని తీవ్రంగా దూషించటం దారుణమని, ఈ సంఘటనలో బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి సచివాలయ ఉద్యోగులకు ప్రాణ రక్షణ కల్పించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న వైసిపి కార్యకర్తలు ఈ విధంగా సచివాలయ సిబ్బందిపై దాడి చేయడం నగరంలోని ప్రజాతంత్ర, లౌకిక, అభ్యుదయ వాదులందరూ తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు. ఉద్యోగ, కార్మిక వర్గానికి రక్షణ లేని చర్యలు గత నాలుగున్నర సంవత్సరంలలో అనేకం జరిగాయని, మరీ ముఖ్యంగా దళిత ఉద్యోగ, కార్మికులపై దాడులు విపరీతంగా జరిగి తీవ్ర భయాందోళనలకు గురఅవుతున్నారని బోయి సత్యబాబు ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన వ్యక్తులపై పోలీస్ యంత్రాంగం నిర్దిష్ట చర్యలు చేపట్టాలని వారు పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగ సిబ్బంది జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఉద్యోగ సిబ్బందికి మనోధైర్యాన్ని కల్పించడానికి దాడిచేసిన ఎమ్మెల్యే అనుచరులపై చర్యలు తీసుకోవాలని సత్యబాబు డిమాండ్ చేశారు.

బీమాపై అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రజలకు పొదుపుపై అవగాహన కల్పించేందుకు టాటా ఏఐఎ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో భీమాపై అవగాహన కల్పిస్తున్నట్లు టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రీజనల్ కో ఆర్డినేటర్ ఎం.ఎస్.ఆర్. ప్రసాద్ తెలిపారు. నగరంలోని టాటా ఏఐఎ ఇన్సూరెన్స్ కంపెనీ నందు శుక్రవారం ఉదయం భీమాపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రధానంగా బీమాపై గ్రామీణ ప్రాంతాలకు అవగాహన కల్పించంతో పాటు పొదుపు చేసే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరింత విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

వరం సెంట్రల్ మాల్, మల్టీప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

పండుగల సందర్భంగా వినియోగదారులకు దుస్తులను ప్రత్యేక ఆఫర్లలో అందించేందుకు వరం సెంట్రల్ హాల్ అండ్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించినట్లు స్టోర్ ఇన్‌ఛార్జి కె.ఎం.కె.ప్రసన్న తెలిపారు. విజయవాడతో పాటు మచిలీపట్నంలో కూడా అత్యాధునిక సదుపాయాలతో స్టోర్లను ప్రారంభించామని రిలయన్స్ ట్రెండ్స్ నిర్వహణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో ఆధునిక ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా రూ. 3999 షాపింగ్ చేస్తే రూ.249 ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చని తెలిపారు. అలాగే రూ.2 వేలు విలువైన కూపన్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు.

శ్రావణ్‌కుమార్ సేవలు అభినందనీయం : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేద ప్రజలకు అతి తక్కువ ఫీజులతో వైద్యం అందిస్తున్న ప్రజావైద్యశాల డాక్టర్ వి.శ్రావణ్‌కుమార్ సేవలు అభినందనీయమని జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ అన్నారు. శుక్రవారం ప్రజావైద్యశాలలో జరిగిన శ్రావణ్‌కుమార్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అలాగే అక్కడ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ పేదల కోసం పలు ఉచిత వైద్య శిబిరాలను డాక్టర్ శ్రావణ్‌కుమార్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అలాగే భావానిపురంలోని శ్రీ వెంకట సాయిశ్రీ వద్ధాశ్రమ సేవా సంఘం ఆశ్రమంలో వద్ధులకు డాక్టర్ శ్రావణ్ కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా .వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తమ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. తమ సేవాకార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్ధాశ్రమ నిర్వహకురాలు వల్లిమల్ల నాగరాజీ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శ్రావణ్ కుమార్